సమస్యలుంటే సాక్షికి చెప్పండి
మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను మా ప్రతినిధి ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి
91829 05602
నంబర్‌లో సంప్రదించండి

నాడు సుందరం.. నేడు శిథిలం!



నాడు : సుందరంగా తీర్చిదిద్దిన ఫుట్‌పాత్



నేడు : శిథిలావస్థకు చేరుకున్న ఫుట్‌పాత్

- జ్ఞానాపురం రైల్వే స్టేషన్ రహదారిలో అధ్వానంగా ఫుట్‌పాత్‌లు
- ఐదు నెలల క్రితమే రూ.37 లక్షలతో అభివృద్ధి

కంచరపాలెం : అధికారుల నిర్లక్ష్యం... నిర్వహణ లోపం కారణంగా లక్షలాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనుల జాడ కనిపించడం లేదు. సుమారు ఐదు నెలల కిందటే రూ.37 లక్షలతో చేపట్టిన ఫుట్‌పాత్‌లు అధ్వానంగా మారాయి. ఇదీ జ్ఞానాపురం రైల్వే స్టేషన్ వరకు గల రహదారిలో పరిస్థితి. జ్ఞానాపురం రైల్వే స్టేషన్ వరకు గల రహదారులను జీవీఎంసీ నిధులు రూ.37 లక్షలతో ఐదు నెలల క్రితం అభివృద్ధి చేశారు. ఆ నిధులతో రహదారులకు మరమ్మతులు చేపట్టడమే కాకుండా ఫుట్‌పాత్‌లు, బీటీ రోడ్ల నిర్మాణం, రంగులు, విద్యుత్ స్తంభాల ఏర్పాటుతో సుందరంగా తీర్చిదిద్దారు. పాదచారులు నడిచేందుకు ఫుట్‌పాత్‌లపై టైల్స్ ఏర్పాటు చేసి జీబ్రా క్రాసింగ్ రంగులు వేశారు. చక్కటి రంగులు వేసి ఆహ్లాద వాతావరణాన్ని కంటికి కనిపించేలా సుందరంగా తీర్చిదిద్దారు. జ్ఞానాపురం కూడలి నుంచి కాన్వెంట్ జంక్షన్, అటు కంచరపాలెం ఫ్లైఓవర్ వంతెన రహదారులు సుందరంగా చేయడంతో పాదచారులు, వాహనదారులు సుఖవంతంగా ప్రయాణం చేసేవారు. అయితే అప్పటి అభివృద్ధి అంతా నిర్వహణ లోపంతో కొన్ని నెలల్లోనే అధ్వానంగా మారిందని పలువురు విమర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేయకపోయినా ఫర్వాలేదు కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, ఆధునికీకరణ పనుల నిర్వహణను గాలికి వదిలేయవద్దని స్థానికులు కోరుతున్నారు. అధికారుల నిర్వహణ లోపం వల్లే ఫుట్‌పాత్‌లు ఐదు నెలల్లో శిథిల స్థితికి చేరుకున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. జీవీఎంసీ అధికారుల పర్యవేక్షణ అంతంతమాత్రమే ఉండడంతో సిబ్బంది నిర్లక్ష్యంతో ఫుట్‌పాత్‌లు అధ్వాన్నంగా మారాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని స్థానికులు, పాదచారులు కోరుతున్నారు.

పర్యవేక్షణ లోపం వల్లే..



వార్డులో జరిగిన అభివృద్ధితో ప్రజలు సంతోషంగా ఉన్నారు. జీవీఎంసీ మేయర్, కమిషనర్ కృషితో నిధులు త్వరగా మంజూరు కావడంతో గత ఏడాది అక్టోబర్‌లో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాం. ఫుట్‌పాత్‌లపై సిమెంటు పలకలు ఏర్పాటు చేశారు. చేసిన అభివృద్ధి పనులకు రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో అధ్వానంగా మారుతున్నాయి. కౌన్సిల్ సమావేశంలో జీవీఎంసీ కమిషనర్, నగర మేయర్ దృష్టికి వార్డు సమస్యలు తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపిస్తా.

– కోడిగుడ్ల పూర్ణిమ, కార్పొరేటర్, 41వ వార్డు

పరిశుభ్రంగా లాల్‌బహదూర్ శాస్త్రి పార్కు



పార్కులోని చెత్త తరలిస్తున్న పారిశుధ్య సిబ్బంది



శుభ్రం చేసిన తర్వాత పార్కు

సాక్షి ఎఫెక్ట్..

సీతంపేట : జీవీఎంసీ 26వ వార్డు ఎన్జీజీవోస్ కాలనీలోని లాల్‌బహదూర్ శాస్త్రి పార్కులో నిర్వహణ లోపంపై 'అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా' శీర్షికతో సాక్షిలో మంగళవారం ప్రచురించిన కథనానికి జీవీఎంసీ సీఎంవోహెచ్, జోన్ – 3 ఏఎంవోహెచ్ ప్రసాద్ స్పందించారు. తక్షణమే పార్కు పరిసరాలు శుభ్రం చేయాలని వార్డు ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్లు విహారిక, భూషణ్‌ను ఆదేశించారు. దీంతో వార్త ప్రచురించిన రోజే పారిశుధ్య సిబ్బంది హుటాహుటిన పార్కును శుభ్రం చేశారు. రాలిపడిన చెట్ల ఆకులు, ఇతర వ్యర్థాలు ఊడ్చి తరలించారు. పార్కును అద్దంలా తయారు చేశారు. పార్కును వారానికి ఒకసారి శుభ్రం చేస్తామని అధికారులు తెలిపారు. పార్కు శుభ్రం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

భారీ జెండాతో విద్యార్థుల ర్యాలీ



75 మీటర్ల మువ్వన్నెల జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న బుల్లయ్య కళాశాల విద్యార్థులు

సీతంపేట : స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బుల్లయ్య కళాశాల ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం తిరంగ రన్ నిర్వహించారు. 75 మీటర్ల మువ్వన్నెల జెండాతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కళాశాల నుంచి స్వర్ణభారతి స్టేడియం, వీఐపీ రోడ్, సిరిపురం, జీవీఎంసీ గాంధీ విగ్రహం, రామాటాకీస్ మీదుగా తిరిగి కళాశాల వరకు సాగింది.

క్లుప్తంగా

పునరావాస కేంద్రాలకు నిరాశ్రయులు



గుర్తించిన నిరాశ్రయులతో ఆర్పీఎఫ్, ఏయూటీడీ సిబ్బంది

తాటిచెట్లపాలెం : ఏయూటీడీ సిబ్బంది రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, రైల్వే స్టేషన్‌లో చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్‌లో పలువురు నిరాశ్రయులను గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించారు. మంగళవారం నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో ఆర్పీఎఫ్ సిబ్బంది సహకారంతో ముగ్గురు మహిళలతోపాటు, మొత్తం 13 మందిని రైల్వేస్టేషన్‌లో గుర్తించి టీఎస్ఆర్ మహిళలు, పురుషుల పునరావాస కేంద్రాలకు తరలించారు.

15న మహా సంప్రోక్షణ

సీతంపేట : లలితానగర్‌లో గల శ్రీలలితా పీఠంలో ఈ నెల 14, 15న భూ నీలా సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాల మహా సంప్రోక్షణ నిర్వహిస్తామని పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలు మంగళవారం పీఠంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15న ఉదయం 9.02 గంటలకు ఉత్సవ మూర్తుల మహా సంప్రోక్షణ ఏకాహ్నిక దీక్షగా జరుగుతుందని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి ఆశీస్సులు పొందాలని సూచించారు.

మాధవస్వామి ఆలయంలో చోరీ

మర్రిపాలెం : మాధవధార శ్రీలీలా మాధవ స్వామి ఆలయంలో భారీ దొంగతనం జరిగింది. మంగళవారం వేకువజామున ఆలయం వద్దకు అర్చకులు వెళ్లేసరికే... తలుపులు తెరిచి ఉండడంతో లోనికి వెళ్లి చూడగా స్వామి వారి విగ్రహాలకు అలంకరించిన బంగారు, వెండి ఆభరణాలు లేకపోవడం చూసి దొంగతనం జరిగిందని నిర్ధారించుకుని కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్రైం డీసీపీ వెంకటరత్నం, సీఐ శ్రీనివాస్, పోలీసులు, క్లూస్ టీం ఆలయానికి చేరుకుని పరిశీలించారు. ఐదున్నర తులాల బంగారం, 3 కేజీల వెండి అపహరణకు గురైనట్లు పోలీసులు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు వరాహ నరసింహస్వామి మంగళవారం రాత్రి కంచరపాలెం క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం సాయంత్రం 6.30 నుంచి మంగళవారం ఉదయం 4 గంటల లోపు చోరీ జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు



ఎస్‌ఐ భాస్కరరావు

సీతమ్మధార : వాహన చోదకులంతా విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని ద్వారకా స్టేషన్ ట్రాఫిక్ ఎస్‌ఐ భాస్కరరావు హెచ్చరించారు. ఆయన స్టేషన్‌లో 'సాక్షి'తో మంగళవారం మాట్లాడారు. వాహన చోదకులంతా విధిగా హెల్మెట్ ధరించాలని కోరారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లరాదని, బస్టాపుల వద్ద ఆటోలు నిలపరాదని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్‌రూట్ ప్రయాణాలు మానుకోవాలని హితవు పలికారు. రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి వాహన చోదకులను కోర్టులో హాజరుపరుస్తున్నామని గుర్తు చేశారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని కోరారు. వాహనాలు నడిపేటప్పుడు, రోడ్డు దాటే సమయంలో ఫోన్లలో మాట్లాడడం ప్రమాదకరమన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు.


సన్యాసి దొరకు గిరిజన సంఘం ఘన నివాళి

ఎంవీపీకాలనీ: గిరిజన నాయకుడు ఆర్‌ఎస్ దొర వర్ధంతిని పురస్కరించుకొని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఎంవీపీ కాలనీలోని గిరిజన భవన్ వేదికగా మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది. తొలుత సంఘం నాయకులు దొర చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోరాబు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చురుగ్గా ఆధునికీకరణ పనులు



పనులు జరుగుతున్న సమావేశ మందిరం



సుందరంగా తీర్చిదిద్దిన సౌకర్యం కేంద్రం

రూ.50 లక్షలతో జోన్ – 3 కార్యాలయంలో సౌకర్యాలు

సీతమ్మధార : నగరంలోని జోన్ – 3 కార్యాలయంలో ఆధునికీకరణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇక్కడ రూ.50 లక్షల వ్యయంతో పనులు ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆఖరి దశ పనులు జరుగుతున్నాయి. రూ.20 లక్షలతో సౌకర్యం కేంద్రంతోపాటు సమావేశ మందిరం పనులు జరుగుతున్నాయి. మొదటి అంతస్తులో గతంలో వున్న సమావేశ మందిరం స్థానంలో సౌకర్యం కేంద్రం ఏర్పాటు చేశారు. గతంలో పన్నులు చెల్లించడానికి వచ్చేవారు వరండాలో పడిగాపులు కాసేవారు. ఇప్పుడు విశాలమైన హాలులో కూర్చునేందుకు వీలుగా కుర్చీలు కూడా ఏర్పాటు చేశారు. అలాగే గతంలో మీ – సేవ కేంద్రం వున్న స్థలంలో ఇప్పుడు సమావేశ మందిరం ఏర్పాటు చేశారు. ఇక్కడ 200 మంది కూర్చునేందుకు అవకాశం వుంటుందని జోన్ – 3 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసరావు మంగళవారం 'సాక్షి'కి తెలిపారు. ఆయన జోనల్ కార్యాలయంలో జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. రెవెన్యూ, యూసీడీ, ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగం, మలేరియా విభాగం, పట్టణ ప్రణాళిక విభాగం, ఓటర్ల నమోదు, జనన మరణాల నమోదు వంటి విభాగాల అధికారులు, సిబ్బందితో సమావేశాలకు అనుగుణంగా సమావేశ మందిరం సెంట్రల్ ఏసీతో సిద్ధం చేస్తున్నారు. రెండో అంతస్తులో వాష్‌రూమ్‌ల పనులు కూడా ఆఖరి దశకు చేరుకున్నాయి. జోన్ పరిధిలోని 14 నుంచి 27వ వార్డు వరకు తూర్పు, ఉత్తర నియోజకవర్గాల్లో విస్తరించి వున్నాయి. ఆధునికీకరణ పనులు పూర్తి కావస్తుండడంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

పర్యావరణ విధ్వంసం సరికాదు



మాట్లాడుతున్న ఆచార్య ఎస్‌బీపీ రంగాచార్యులు

సీతంపేట : సామాజిక సంస్థలు పర్యావరణంపై ప్రజలకు అవగాహన కలిగించాలని, పాలిథిన్ వినియోగం వల్ల కలుగుతున్న అనర్థాలపై ప్రచారం చేయాలని ఆంధ్రా యూనివర్సిటీ ఆచార్యులు ఎస్.బి.పి.రంగాచార్యులు సూచించారు. భారతీయ శిక్షణ మండల్ ఆధ్వర్యంలో బీవీకే కళాశాలలో పర్యావరణ పరిరక్షణపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రకృతిని పరమాత్మ అనే దృష్టితో చూడాలని, ప్రకృతి వనరులను విధ్వంసం చేయకూడదని కోరారు.

భారతీయ శాస్త్రాలు మన చుట్టూ ఉన్న పరిసరాలను ఎలా శుభ్రం చేసుకోవాలి, ఏ మొక్కలు పెంచాలో చెప్పాయని గుర్తు చేశారు. భారతీయ సంస్కృతి కోణంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కోరారు. సోలార్, బయోగ్యాస్ వంటి ఇంధన వనరులు ఉపయోగించుకుని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో పి.ఎస్.కుమార్, డాక్టర్ డి.వి.సూర్యారావు, డాక్టర్ జీవీఎస్ఎన్ మూర్తి, కొత్తూరు రమణ పాల్గొన్నారు.

ముగిసిన ఆటల పోటీలు



మ్యూజికల్ చైర్ పోటీలో విద్యార్థినులు



మధురానగర్ జీవీఎంసీ హైస్కూల్‌లో ఖోఖో ఆడుతున్న విద్యార్థినులు

సీతమ్మధార : జీవీఎంసీ 24వ వార్డులో గల నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠశాల (ఎన్‌ఎంసీహెచ్)లో ఆటల పోటీలు మంగళవారం ముగిశాయి. ఆఖరి రోజు పాఠశాల విద్యార్థులతోపాటు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా పోటీలు నిర్వహించారు. ఈ నెల 15న నిర్వహించే స్వాతంత్య్ర వేడుకలను పురస్కరించుకుని పాఠశాల, జూనియర్ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు కొద్ది రోజులుగా ఆటల పోటీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్‌ప్రసాద్ పర్యవేక్షణలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. ఏడు నుంచి పదో తరగతి, ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఆటల పోటీల సందర్భంగా పాఠశాల ఆవరణలోని క్రీడా మైదానం విద్యార్థులతో సందడిగా కనిపించింది. ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, కరుణాకర్, వరలక్ష్మి, ప్రభావతి, నాగభూషణం, రాధాదేవి, త్రినాథమూర్తి, శారద ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు.

సీతంపేట : స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ 25వ వార్డు సీతంపేట మధురానగర్‌లో గల జీవీఎంసీ హైస్కూల్‌లో విద్యార్థులకు రెండు రోజుల నుంచి వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. మంగళవారం పాఠశాలలో ఖోఖో, షటిల్, బాల్ బ్యాడ్మింటన్, క్యారమ్స్, చెస్, రన్నింగ్, లెమన్ అండ్ స్పూన్, టెన్నీ కాయిట్ పోటీలు నిర్వహించారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు సీనియర్, జూనియర్ విభాగాల్లో వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తున్నట్టు పాఠశాల పీడీ తబిత తెలిపారు. విజేతలకు ఆగస్టు 15న బహుమతులు అందజేస్తామని తెలిపారు.

కన్నవారి చెంతకు యువతి



పూర్ణిమను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న వసతి గృహం సిబ్బంది

సీతమ్మధార: మానసిక స్థితి సరిగ్గా లేక ఇల్లు వదిలి బయట తిరుగుతున్న ఒక యువతిని ఏయూటీడీ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది తల్లిదండ్రులకు అప్పగించారు. వివరాలిలా ఉన్నాయి. దువ్వాడ రైల్వేస్టేషన్ సమీపంలో కేతిరాజు వరప్రసాదరావు, అతని భార్య, కుమారుడు, కుమార్తె పూర్ణిమ (34)తో కలిసి నివాసం ఉంటున్నారు.

ఈ నేపథ్యంలో రోడ్డు మీద ఒంటరిగా తిరుగుతున్న పూర్ణిమను గుర్తించిన మల్కాపురం పోలీసులు ఆమెని ద్వారకానగర్ టీఎస్ఆర్ కాంప్లెక్సులో గల జీవీఎంసీ-ఏయూటీడీ నిరాశ్రయుల వసతిగృహానికి తరలించారు. కొన్ని రోజులు గడిచిన తర్వాత ఆమె తల్లిదండ్రుల వివరాలు తెలుసుకున్న సిబ్బంది మంగళవారం దువ్వాడలోని ఆమె నివాసానికి తరలించి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆమె తండ్రి వరప్రసాదరావు చెప్పిన మాటలు విన్న సిబ్బందికి కళ్లు చెమర్చాయి. తన భార్య, కుమార్తె, కుమారుడు కూడా మానసిక రోగులేనని కన్నీటి పర్యంతం అయ్యారు. వీరిని పోషించే ఆర్థిక స్థోమత తనకు లేదని నిస్సహాయత వ్యక్తం చేశారు. ఏదైనా నిరాశ్రయ వసతి గృహంలో తన కుమార్తెని చేర్పించాలని ఆయన వారిని ప్రాధేయపడ్డారు. దీనికి వారు బదులిస్తూ తర్వాత తరలిస్తామని వచ్చేశారు. తల్లిదండ్రులకు కుమార్తెని అప్పగించిన వారిలో ఏయూటీడీ సంస్థ కార్యదర్శి ప్రగడ వాసు, వసతిగృహం మేనేజర్ జ్యోతిర్మయి ఉన్నారు.

ఉత్సాహంగా 'హర్ ఘర్ తిరంగా'



హర్ ఘర్ తిరంగా ర్యాలీలో నాయకులు

మురళీనగర్ : ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు ప్రతీ ఇంటిపై జాతీయ జెండా కార్యక్రమాన్ని మురళీనగర్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ మేరకు టీడీపీ 50వ వార్డు అధ్యక్షుడు సనపల వరప్రసాద్, బీజేపీ వార్డు అధ్యక్షుడు కె.వెంకటరావు, మాధవదార మండల బీజేపీ అధ్యక్షుడు ఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో ''హర్ ఘర్ తిరంగా'' కార్యక్రమం ప్రాధాన్యతపై ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు మాధవదార జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ జెండాను ప్రతి ఇంటిపై ఎగురవేసి దేశ భక్తి చాటుకోవాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో సునీల్ అగర్వాల్, తదితరులు పాల్గొన్నారు.

వాల్తేర్ డివిజన్ పరిధిలో...

తాటిచెట్లపాలెం : వాల్తేర్ డివిజన్ పరిధిలో హర్ ఘర్ తిరంగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం నుంచి ఈ నెల 15 వరకు ప్రతీ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసేలా రైల్వే కాలనీల వాసులను సమాయత్తం చేశారు. ఇందులో భాగంగా స్టేషన్ భవనాలపై, కార్యాలయాలపై, వాల్తేర్ డివిజన్ పరిధిలోని లోకోమోటివ్‌లపై త్రివర్ణ శోభితంగా ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. మరోవైపు స్వాతంత్య్ర దినోత్సవానికి ముందు రోజు జరిగిన విభజన భయానక దృశ్యాలను గుర్తు చేసుకుంటూ వాల్తేర్ డివిజన్ పరిధిలో విభజన భయానక దినోత్సవం బుధవారం నిర్వహించనున్నట్లు వాల్తేర్ డివిజన్ అధికారులు తెలిపారు. నాటి ఫొటోలతో కూడిన ఎగ్జిబిషన్‌ను రైల్వేస్టేషన్ ఫొటో గ్యాలరీలో ఏర్పాటు చేస్తున్నారు.

ప్రపంచ మేటి దర్శకుడు హిచ్‌కాక్



హిచ్‌కాక్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నరవ ప్రకాశరావు, భరణికాన తదితరులు

సీతంపేట : ప్రపంచ మేటి సినీ దర్శకుడు ఆల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి వేడుకలు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా హిచ్‌కాక్ చిత్రపటానికి నరవ ప్రకాశరావు, భరణికాన రామారావు, ఎస్.కె.మిశ్రో పూలదండలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం అంతగా లేని రోజుల్లో మంచి సినిమాలు అందించారని, అందుకే ఆయన మాస్టర్ ఆఫ్ సస్పెన్స్‌గా పేరుగాంచారన్నారు. ప్రపంచ సినిమాకు హిచ్‌కాక్ చేసిన సేవలు మరవలేనివని, ఆయన గొప్పతనం నేటి యువ దర్శకులకు తెలియజేయాలనే ఉద్దేశంతో జయంతి వేడుక నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వేడుకల్లో భాగంగా హిచ్‌కాక్ దర్శకత్వంలో 1963లో రూపొందిన 'ది బర్డ్స్' ఇంగ్లిష్ చిత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో బి.చిన్నారావు, హుస్సేన్, చాట్ల బాబూరావు, ఎం.వి.వి.గుప్త, అరుణ పాల్గొన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
వైజాగ్ నార్త్
✆ 8309817091

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ Study from home. Online Degree, PG, Diploma, B.Tech, BBA, MBA, MCA etc. Courses admissions going on. Guarantee pass. Eligible for all jobs. Ph: 79972 96796 [V- 120119]

PLOT FOR SALE
■ ఎస్.కోట బొద్దాం విలేజ్‌కి 1.5 కి.మీ॥ దూరంలో VUDA LP PLOTS అమ్మకానికి కలవు. 100% బ్యాంక్ లోన్‌తో పాటు అదనంగా అమౌంట్ కావాలన్నా చేయగలం. ఫోన్: 79938 88479. [V-2669]
■ VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న, కంచికచర్ల శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలతో చ॥గ॥ 1,900/- నుండి 18,500/- ఇళ్ళ ప్లాట్స్, ఫామ్‌హౌస్ ప్లాట్ సెంట్ 1,90,000/- సంప్ర: ✆ 7731076666 [B-54]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిం దిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

LOSS OF PASSPORT
I, PARASANA ESWARA RAO S/O Parasana Venkatappadu residing at D.No.10-50-41/1, JSM Colony, Ram nagar, Maharani Peta, Visakhapatnam District 530002. I lost my passport No.G5818731 (Original) while I was travelling from Ramnagar to A.U.Out gate on 15-07-2024 by Auto Riksha. if any body found please Return above address

CHANGE OF NAME
I, RAMA KRISHNA REDDY S/O. REDDY YERRI NAIDU (late) H.No: 1-105/2/34, Flat No: 301, Block-B, R.V.S. Silver Springs, Ganesh Nagar, Chinamushidiwada, Pendurthi, Visakhapatnam 531173, have changed My name from REDDI RAMAKRISHNA, (old name) to RAMA KRISHNA REDDY, (new name), hence after all my documents and correspondence will continue with my new name RAMA KRISHNA REDDY.

BUSINESS OFFER
■ మీరు బైబ్యాక్ అగ్రిమెంట్‌తో లాభదాయకమైన లేడీస్ శానిటరీ ప్యాడ్, బేబీ డైపర్ మెషిన్, ప్లాస్టిక్ ఉద్యోగ్ వ్యాపారాన్ని ప్రారంభించండి. (ప్రభుత్వ ఆమోదితము) 83760 01873, 96430 10487, 83760 89771, 011-25920179 [DA-5872]

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 12484]

పాస్‌పోర్టు పోయినది
మద్ది లక్ష్మి W/o వెంకట రమణారెడ్డి (లేటు) డోర్.నెం. 5-10-17, రెడ్డితుంగ్లాం, గాజువాక, విశాఖపట్నం జిల్లాలో నివసిస్తున్నాను. నేను 01-08-2024న దువ్వాడ రైల్వేస్టేషన్ నుండి నాతయ్యపాలెం బస్సులో వస్తుండగా మార్గమధ్యలో నా పాస్‌పోర్టు నెం. M6524453 పోయినది. ఎవరికైనా దొరికినచో ఈక్రింది నంబరుకు తెలియజేయగలరు. సెల్: 91778 17341

■ Wanted 2+ years Exp. Maths & Physical Science Teacher to Teach 8th to 10th School at Akkayyapalem, VIZAG. Ph: 99590 94720, 93987 09459. [V- 2667]
■ వి.ఐ.పి.ల ఇంట్లో పిల్లలను చూసుకోవడానికి పిల్లల పోషణ (Baby Care) 18 సం॥ల నుండి 55 సం॥ల లోపు అనుభవం ఉన్న స్త్రీలు కావలెను. జీతం 15000/- నుండి 22,000/- వరకు 24/7 రూం+ఫుడ్ ఫ్రీ. హైదరాబాద్ VSP పనిచేయుటకు & సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్ చేయుటకు. ✆ : 97056 13881, 73825 13881 [R-1229037]
■ ప్రముఖ ఎయిర్‌పోర్ట్‌లో పనిచేయటానికి కార్గో సూపర్‌వైజర్, కంప్యూటర్ ఆపరేటర్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, క్యాబ్ డ్రైవర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 28000 నుండి 34000 రూము+ భోజనం ఫ్రీ. Ph: 7093769794 [H-778942]
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీతం: 18K, ఫోన్ : 9160900024, 9640400073 [H-796267]

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
మురళీనగర్, మాధవధార : 90101 33346
NAD, కంచరపాలెం : 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి : 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్ : 90100 55116
దాబాగార్డెన్స్, జగదాంబ, MVP కాలనీ, మద్దిలపాలెం : 90101 96663
గాజువాక : 97059 33394
విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం